# హైదరాబాద్‌లో పీజీఏ ప్రమాణాలతో 'స్టోన్‌క్రాఫ్ట్ గోల్ఫ్ సిటీ' ప్రారంభం

హైదరాబాద్: ప్రముఖ ఇంటిగ్రేటెడ్ బయోఫిలిక్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్, అయివాట్ (ఏఐవీఓటీ) గోల్ఫ్ అండ్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో పీజీఏ -ప్రామాణిక అమెరికా- బ్రాండెడ్ గోల్ఫ్ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. దక్షిణ భారతదేశంలో హైదరాబాద్‌లో ఉన్న ఈ తొలి పీజీఏ-బ్రాండెడ్ కోర్సు 200పైగా ఎకరాలలో 18-హోల్ ఛాంపియన్‌షిప్ కోర్సును కలిగి ఉంటుంది. ఈ ప్రపంచ-స్థాయి కోర్సు భారతదేశంలో గోల్ఫ్ ప్రమాణాలను పునర్నిర్వచించటానికి సిద్ధమైంది. స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కీర్తి చిలుకూరి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను స్థిరమైన అభివృద్ధితో ఏకీకృతం చేయాలనే మా లక్ష్యం ప్రతిబింబిస్తుందని, లగ్జరీ, రిక్రియేషన్‌లో నూతన ప్రమాణాలు నిర్దేశించనున్నట్లు తెలిపారు.